
# ఎడారిలో ఎర్రకలువ

'రాధ' సాయిరమేష్



శంకరరావుగారు ఇంగ్లాండువచ్చి యిరవై సంవత్సరాలు దాటింది. పాతికేళ్ల వయసప్పుడు పిరికిచూపులతో హీత్రో ఎయిర్‌పోర్టుని పావనం చేసిన ఆ కుర్ర డాక్టరు మరో పాతికేళ్ళు దాటకుండానే గ్రేట్ బ్రిటన్‌లో ఒక గ్రేట్ సైకియాట్రిస్టు అనిపించుకున్నాడు.

ఇప్పుడు ఆయన బ్రైటన్ అనే పెద్ద వూరులో సీనియరు సైకియాట్రిస్ట్ అవటమేకాదు అదే వూళ్ళో తన పలుకుబడికీ పదవికీ తగ్గట్టుగా బకింగ్‌హామ్ పేలస్ అంత పెద్ద భవంతి దగ్గరుండి కట్టించుకున్నారు. ఆధునిక హంగామాలతో ఆ లోగిలి అత్యంత వైభవోపేతంగా తులతూగుతున్నా ఆయన పుట్టిన దేశాన్ని గుర్తుచేస్తూ యింటి గుమ్మానికి పచ్చని ప్లాస్టిక్ తోరణాలు చప్పుడుకాని మువ్వల్లా వ్రేలాడుతూ వుండటం చాలా చెప్పుకోదగ్గ విషయమేమరి.

ఆయన సతీమణి భారతీదేవి స్వతహాగా అంత పెద్ద చదువులు చదవలేదు. ఏదో యింటర్మీడియట్ తప్పించి. కాని యిండియావదిలి యింగ్లాండు వచ్చిన యిరవై ఒక్క రోజులకే యింగ్లీష్ భాషని తన మాతృభాషకంటే మధురంగా మాట్లాడటం నేర్చుకుంది. అలా అని ఆవిడ ఏకసంథాగ్రాహి అనుకోటంకూడా పొరపాటే. షాపింగ్‌లిస్ట్ పదిసార్లు పఠించి చివరికి తనకి అత్యంత ప్రీతివంతమైన చీజ్‌ముక్కో, చికెన్‌ముక్కో కొనుక్కోటం మర్చి యింటికివచ్చి అయ్యో అనుకుంటుంది ఎప్పుడు బజారుకి వెళ్ళినాసరే. పోతే భారతిలోవున్న గొప్ప తనమేమిటంటే కొన్ని విషయాల్ని కొన్ని క్షణాల్లో మెదడుకి చురుకుగా పట్టించుకుంటుంది. ఆ ప్రతిభతోనే యింగ్లీష్ భాషని యింగ్లీష్‌వాళ్ళే అసూయపడేటంత స్పష్టంగా, నేర్పుగా మాట్లాడటం అలవాటు చేసుకుంది ఆవిడ ఆ పది పదిహేనేళ్ళ స్థిరనివాసంలో.

భారతికి తెల్లవాళ్ళ తైతక్కలంటే చాలా మక్కువ. వాళ్ళ ఆచారాలన్నా పైపై ఫేషన్‌లన్నా ఎనలేని ప్రీతి. అందుకే ఆ ఆంధ్రుల ఆడపడుచు తన రూపాన్నీ, రూపానికి రేఖలుదిద్దే ఆడంబరాన్నీ అన్నిటినీ మార్చుకుంది అలంకరణ పేరుతో. పాశ్చాత్య నాగరికతా ప్రభావంలో క్రిందా మీదా పడి కొట్టుకుపోతూ అపురూపంగా అద్దుకున్న ఫేస్ పౌడర్‌లా అప్పటికప్పుడు గ్రేట్ బ్రిటన్‌లో వచ్చే

# ఇది మీకు చాలా ఉపయోగం

మీకు 'వ్యవహారదర్శిని' అనే తెలుగుపుస్తకం చాలా ఉపయోగం. అందులో ఆస్తికొన్నా అమ్మినా తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాపార, పరిశ్రమలకె లాంటి లైసెన్సులు తీసుకోవాలి, అన్నిమతాల వివాహ, విడాకుల నిబంధనలు స్త్రీపురుషుల ఆస్తిహక్కులు, చెడ్డవారితో ప్రమాదంరాబోతే పోలీసురక్షణకు ఎవరికెలా వ్రాయాలి, ఇండ్లస్థలాలకెలా ధరఖాస్తు పంపాలి, లాడ్జింగుల్లో వ్యభిచారనిరోధరూల్సు, వాటినుంచి రక్షణవివరాలు, మీరుతెలుసుకోదగిన అనేక చట్టాలవివరాలు, నోట్లు, దస్తావేజులు, ఒప్పందాలు, పిటీషన్లు, ఫిర్యాదులు ఉత్తరాలు ఎలావ్రాయాలి, వాటివివిధ నమూనాలు అందున్నాయి. సుమారు 300 పేజీలపుస్తకం. ధర రూ॥ 12. వి.పి. పోష్టుఖర్చు రూ॥ 3. అదనం. దేశసేవ ప్రచురణలు, నెం. 2, ఇందిరానగరు, వెంగలరావునగరు టాంకుసమీపాన హైదరాబాదు-500890కు, మీ ఉపయోగానికి వ్యవహారధర్మిని పుస్తకం ఒకటి వి.పి. పోష్టుద్వారా మీకు పంపించమని నేడే ఉత్తరం వ్రాయండి



సరూప్ లేప్



మొటిమలు
మటుమాయము
చేసి ఎల్లప్పుడు
కలువలవలె
కాంతివంతముగా
చేయును



అమృత్ మలామ్


కాళ్లపగుళ్లు, పెదవుల పగుళ్లు
శరీరము పగుళ్లను లేకుండా చేసి
శరీరమును మృదువుగావుంచును
కాళ్లు పాయుట నివారించును

డిస్ట్రిబ్యూటర్లు:- శ్రీ సత్యసాయి ఎంటర్‌ప్రైజెస్. విజయవాడ-1.
SUVARNA



# టూ-ఇన్-వన్






ఫోర్‌హాన్స్
డబుల్ యాక్షన్
టూత్‌బ్రష్ మీ పళ్లను
శుభ్రపర్చడంతో
పాటు చిగుళ్లను
మాలిష్ కూడా
చేస్తుంది.

ఫోర్‌హాన్స్
టూ-ఇన్-వన్
టూత్‌బ్రష్

అడల్ట్ మరియు జూనియర్

277 F-122 TEL


## ఎడారిలో ఎర్ర కలువ

మార్పులకీ, కూర్పులకీ నేర్పుగా అలవాటు పడి పోతూ వచ్చింది అన్ని సంవత్సరాలూ.

భార్య మనసు దేనికీ బెంగపడకుండా కాపాడు కుంటూ వచ్చారు శంకరరావు. కోరగానే పెరటిలో జలకాలాటకి ఓ కోనేరు కట్టించిపెట్టారు. నోరు లేని జీవాలంటే భార్యకి ఎంతో జాలని, వూసుపోటానికి ఓ రెండు జాతికుక్కల్ని హాలెండునుంచి కొని తెప్పించి, ఓ క్రిస్‌మస్ రోజున ఆవిడకి కానుకగా యిచ్చారు.

అపురూపమైన అర్ధాంగి సుకుమార శరీరం చలికి వణక్కుండా వుంచాలనే ఆరాటంతో ఎయిరు కండిషన్డు బి.ఎమ్. డబ్బుకారు కొనియిచ్చారు. యిద్దరూ కలిసి వెళ్తే వుల్లాసంగా వుంటుందని ఓ ఆడీకారు కూడా కొన్నారు. ఇలాంటి హంగులన్నీ వూసగ్రుచ్చితే అవో పెద్దగ్రంధమే అవుతుంది మరి ?

ఎన్ని వన్నెలున్నా చూడటానికి కళ్ళు లేకపోతే అతిలోక సుందరి ఎలా అవుతుంది ఏ అప్సరసయినా. శంకరరావు భారతీదేవి విషయంలో కూడా అలాగే అయ్యింది. ఎన్ని సంపదలతో తులతూగుతున్నా మరెన్నో సౌఖ్యాల్లో తేలియాడుతున్నా యింటికి వెలుగునిచ్చే ఓ పసికందు చిరుచూపుకి నోచుకోలేక పోయింది ఆ జంట అన్ని ఏళ్ళుగా. ఎన్ని భోగ భాగ్యాలువున్నా ఓ పూవుకీ పిందకీ నోచుకోకపోతే కల్పవృక్షానికి కూడా ఆ పేరు సార్థకం కాదేమో ?

పిల్లల కోసం ప్రత్యేకమైన పూజలు చేశారు. ఇండియా వెళ్ళి గుళ్ళలో విగ్రహాల్ని వూళ్ళలో స్వాములనీ యిలా ఎందరెందరినో మొక్కివచ్చారు. అయినా యింగ్లాండు వైద్యనిపుణులు ఓ శుభోదయంలో శలవిచ్చిన వేదవాక్యాలు అలా చెరగకుండా వుండిపోయాయి అన్ని సంవత్సరాలూ.

భారతికి పిల్లలు పుట్టరని రూఢి- అయిన దగ్గరనుంచి శంకరరావుగారి ఎదలో ఓ రకమైన వైరాగ్యం ఏర్పడింది. అయినా ఆయన తన తీరు తెన్నుల్లో ఎలాంటి తేడా కన్పించనివ్వలేదు పైకి భారతి బెంగపెట్టుకుంటుందని.

సాయంత్రం ఆసుపత్రి నుంచి రాగానే స్కాచ్ విస్కీ ప్రక్కన పెట్టుకుని అతి నిదానంగా సేవిస్తూ టి.వి. ముందు రిమోట్ కంట్రోల్ స్విచ్ పట్టుకుని రాత్రి పదిగంటల వరకూ వూగే కుర్చీలో కునికిపాట్లుపడుతూ విశాల ప్రపంచంలో జరిగే వార్తల్ని కొనకంటితో ఓ సారి చూశాననిపించి చివరికి నిద్రాదేవివడిలో తల ఆన్చుకునేవారు సుతి మెత్తన్ని ఎలక్ట్రానిక్ బెడ్‌లో భారతీదేవి సరసన చోటుచేసుకుంటూ.

పది సంవత్సరాలుగా ఆ తీరు ఆయన దినచర్య అయిపోయింది బయట ప్రపంచంలో మంచు కురుస్తున్నా, తుఫానులు చెలరేగుతున్నా; మరేం జరుగుతున్నా !

అయినా ఆయనకి బాగా తెలుసు ముట్టుకోడానికి వెన్న మెత్తగా వున్నా విసిరి పెట్టకొడ్తే వెన్న కూడా వాడిగా తగుల్తుంది వంటికని. ఒకోసారి ఒకోదెబ్బ నొప్పి పుట్టించటంతోపాటు ఎనలేని మేలు

కూడా చేస్తుంది మరి తిమ్మురుపట్టిన మనసుకి తెలివితెప్పిస్తూ ?

"ఈ మధ్య మీరు బొత్తిగా పరాకుగా వుంటున్నారు" భారతీదేవి అడిగింది ఓ ఆదివారం.

"ఊ" అన్నారు శంకరరావు పరాకుగా విస్కీ వినోదిస్తూ.

"యింటికి చాలా లేట్‌గా వస్తున్నారు కూడా" అష్టోత్తరం పరిపాక సహస్రనామావళి జపించింది ఆ తులసీదేవి.

"ఏమిటి హాస్పిటల్‌లో నాకేమీ పని లేదనుకుంటున్నావా" విసుగుదల కనిపించింది ఆయన ముఖంలో.

కబుర్లలో టి. వి లో వస్తున్న "వరల్డ్ ఎబౌట్ అజ్"—"ప్రోగ్రామ్‌కి" భంగం కలుగుతుందనో లేక ఆ విషయం ఆయనకి యిష్టంలేకనో మరి ఆ విసుగుదలంతా ?

"ఏమిటో వున్నట్టుండి అంతవని..."

"పిచ్చి, ప్రేమా చెప్తే వుద్యాయటోయ్ ..." వున్నట్టుండి విసిరాడు ఆయన ఓ చలోక్తి.

"వేదాంతం చెప్పమంటంలేదు మిమ్మల్ని ఎవరూ" రుసరుసలాడింది భారతీదేవి.

"ఐ.సీ ... బై దిబై ... కాస్త జిన్ తీసుకోకూడదూ నీకేమీ వూసుపోనట్లుంది" అన్నారు శంకరరావు చిరునవ్వు పెదవుల మధ్య వుంచిస్తూ.

"సలహాలు చెప్పటానికి ఎక్కడలేని ఓపికా వస్తుంది కాబోలు" భారతీదేవి భుజాలు ఎగరేస్తూ విసురుగాలేచి వంటింట్లోకి వెళ్లిపోయింది.

ఆ రోజుకి ఆ కథ అక్కడికి ఆగిపోయినా సంవత్సరాలుగా సీరియల్‌గా వస్తున్న నవలలా సశేషంగానే వుండిపోయింది భారతీదేవి మనసులో ఎన్నాళ్లనుంచో రగులుతోన్న ఆ అరనివేదన తీరని మనోవేదనాను.

ఆవిడకి అన్ని అనుమానాలు కలగటంలో అర్థం లేకపోలేదు. బ్రిటిష్ వాతావరణం అలాంటిదనీ, చుట్టూవున్న మాదామణి దొరసానులు, ఎత్తుమడమల వయ్యారిభామలు ఎంతకైనా తెగించగలరనీ. అవసరానికి పనికివచ్చే అబలుడు కనిపిస్తే ఏమైనా చేస్తారనీ ఎంతకైనా వెనుకాడరనీ ఎప్పుడో గుర్తించింది భారతీదేవి, న్యూస్‌పేపర్లలో వచ్చే రెండోపేజీ దిగంబర దేవకన్యల కథలు చదివీ, టి.వి. లో 'లోకంపోడక' చూసీ.

శంకరరావు మరింత వింతగా ప్రవర్తిస్తున్నారు ఓ మూడు నాల్గు నెలల నుంచి.

"లండను వెళ్తున్నానోయ్ భారతీ... నాకోసం ఎదురుచూస్తూ కూర్చోక నీ పని చూసుకో ... వీక్ ఎండుకి నేను యింట్లో వుండను మరి" అని చెప్పి అర్ధాంగి అనుమతికి ఎదురుచూడకుండా హడావిడిగా తన ఆడే కారులో దూక్కుని ఎక్కడికో పారిపోతున్న భర్తని చూసి ఏ భార్య మనసువూపోదు.

మనసుని తొలిచెడుతున్న అనుమానాన్ని మట్టుపెట్టలేక ఓ అడుగు ముందుకేసింది భారతి శంకరరావుని నిలదీస్తూ.

"మీ పద్ధతి నాకేమీ నచ్చలేదు" అంది.

పరుగెత్తి పారిపోలేకపోయాడు ఆయన ప్రతీ శుక్రవారంలా.

"ఏ పద్ధతి..." ఓ అడుగు వెనక్కువచ్చి వెటకారంతో కొట్టిపారేయాలని ప్రయత్నించాడు ఆ విషయాన్ని.

"అదే ఆ నవ్వే నాకు నచ్చదు..." ప్రసంగాన్ని పొడిగించింది భారతి.

"ఏమే...బాగుంది నీ వరస. నీకేదో నచ్చాంటే యిష్టంలేదని అందరినీ విడుస్తూ కూర్చోమంటావా ఏమిటి నీ ఆనందంకోసం" చలోక్తి విసిరాను అనిపించారు శంకరరావు.

"గుండెమీద చేయివేసి చెప్పండి నిజంగా మీరు ఏం చేస్తున్నారో."

"నవ్వేమీ బెంగపడకులే...నా వుద్యోగం నేను చేసుకుంటున్నాను."

"నేను అడిగింది అదికాదు."

"ఏమిటోయ్ వున్నట్టుండి ఈ యక్షప్రశ్నలు. నీ వంట్లో బాగానే వుందికదా."

"మీరేమీ వర్రీ అవ్వక్కర్లేదులెండి మీ పిచ్చేమీ నాకు పట్టలేదు."

"తప్పొదియ్యా పెళ్ళయి పాతికేళ్ళు అవుతున్నా నీకు యింకా ఆ తిక్క కుదరలేదు మనా."

మూతి ముడుచుకుంది భారతి మొరటుగా సమాధానం చెప్పలేక.

"అయినా నాకు తెలీక అడుగుతాను ఏ జనరాలు ఈ జుట్టు నెరిసినవాడ్ని వరిస్తుందనబ్బా నీకు యింత కంగారు" అన్నారు శంకరరావు ఆరాతీస్తూ.

"జుట్టు నెరిసిందన్న బాధ వీళ్ళకి ఎప్పుడూ వుండదు. రంగువూసి మరీ మార్చుకుంటారు. కంటికి కాస్త యింపుగా కనిపిస్తే...ఈ దొరసానుల సంగతీ, ఈ దేశం సంగతీ నాకు తెలీదు అనుకున్నారా ఏమిటి?" కాని వడపోసిందంతా గొంతుకలోంచి వెళ్ళగ్రక్కింది.

"నీ పెడార్థాలు పాడు ఎంక్వయిరీలు చాలు కాని...నా మానాన్న నన్ను వదిలిపెడ్తావా భారతీ నీకు పుణ్యం వుంటుంది" కాస్త కలవరపాటు కంపించింది ఆయన కంఠంలో.

"అంతేకాని అసలు సంగతి చెప్ప రన్నమాట."

"ఏముంటుందోయ్ చెప్పటానికి ... చూడు భారతీ పిచ్చి పిచ్చి ఆలోచనలతో నువ్వు తలబద్దలు కొట్టుకొని నాకు తలనొప్పి తెప్పించకపోతే...ప్లీజ్... శుభ్రంగా విడియోలో ఆ శంకరాభరణం సినిమా పెట్టుకుని చూడు... చాలా బాగుంటుందని చెప్పి మరీ యిచ్చాడు రెడ్డి ... చూసి ఎలావుందో చెప్పు. రాగానే నేనూ పెట్టుకుని చూస్తాను ..."

శంకరరావుగారిదే పై చేయి అయ్యింది ఆ రోజు కూడా.

* * *


శనివారం సాయంత్రం మార్గరెట్ డేవిస్ ఫోనుచేసి మరీ ఆహ్వానించింది. వున్న పళంగా విందు భోజనం వంకపెట్టి.


మార్గరెట్. డాక్టరు డేవిస్‌కు మొదటి భార్య. డాక్టరు డేవిస్ డాక్టరు శంకరరావుకి జూనియరే అయినా ఒకే హాస్పిటల్‌లో పది సంవత్సరాలుగా సైకియాట్రిస్ట్‌లుగా కలిసి పనిచేస్తున్నారు యిద్దరూ. వృత్తిరీత్యాగానే కాకుండా స్నేహం పేరుతో కూడా ఒకరికొకరు బాగా చేరువయ్యారు ఆ పది సంవత్సరాల్లో.

భారతి మంచితనం మార్గరెట్ మనసుని బాగా ముచ్చటపరిచేది. మార్గరెట్ మాటకారితనం బెంగపడ్డ భారతి మనసుకి మంచుకొండల్లో వేడిగాలిలా తగిలి సేదతీర్చేది. అందుకే ఒకరికొకరు బాగా దగ్గరయ్యారు అవసరాలు తీర్చుకోటానికీ కష్టసుఖాలు చెప్పుకోడానికీ.

"ఏమిటి భారతీ ఈరోజు అంత డల్‌గా వున్నావు...లవ్ సిక్‌నెస్ కాదు కదా కొంపతీసి" ఆంగ్లంలో ఓ చలోక్తి విసురుతూ ముచ్చటగా నవ్వింది ముప్పైయ్యేళ్ళ మార్గరెట్.

"ఈ రోజుకి అదొక్కటే తక్కువ..." ప్రోసి



వుచ్చింది భారతి చిరునవ్వు పెదవులమీద లిప్‌స్టిక్‌లా పూసుకుంటూ.

"అహ... ఏదో వుంది... లేకపోతే నువ్వు అంత నిరుత్సాహంగా మాట్లాడవు. ప్లీజ్ భారతి నాతో చెప్పటకేమైన అభ్యంతరమా" అనురాగ పూర్వకంగా భారతి చేయి పట్టుకుంది ప్రక్కకు వచ్చి కూర్చుంటూ.

మనిషి ఏ దేశానికి చెందినా, తనువు ఏ రంగుతో తళతళనాడుతున్నా మనసుకి కలిగే ఆవేదన మనిషిని కరిగించే అభిమానం ఒక్కటే మరి.

"ఏం చెప్పమంటావ్ మార్గరెట్... ఈమధ్య రావు చాలా మారిపోయాడు.

ఏదో పనిపెట్టుకుని ప్రతి వీక్ ఎండ్ ఎక్కడికో వెళ్ళిపోతున్నాడు. యింటిపట్టున ఓ క్షణం నిలవకుండా... యిదంతా ఎందుకో నాకేమీ తోచడం లేదు..."

మార్గరెట్ చూపులు త్రిప్పుకుంది తనకి ఆ విషయం ఎప్పుడో తెలుసు అన్నట్లు.

"నువ్వు వింటున్నట్లు లేదు..."

"నో...నో... అయామ్ లిజనింగ్..."

"నీకు ఏదో తెలిసినట్లుందే ..."

"భలేదానివే ... నాకేం తెలుస్తుంది. అందులో యిలాంటి విషయాలు." మార్గరెట్ మాట తడబడింది.

"ఫర్‌గెట్ ఎబౌట్ యిట్ ... టెల్‌మి వాట్ వుడ్ యు లైక్ టు హేవ్" బ్రిటన్ మర్యాదలకి బాగా అలవాటుపడి వుందేమో భారతి వెంటనే మాట మార్చింది.

"ఫెచ్‌మి వోడ్కా అండ్ లెమనేడ్ ప్లీజ్..."

మార్గరెట్ సంభాషణలో సంప్రదింపుల ధోరణిని సూచించింది.

"ష్యూర్" అంటూ లేచి వెళ్ళి యిరువురికీ చెరో గ్లాసులో మత్తుపానీయాలు వంచుకువచ్చింది భారతి.

"ఇప్పుడు చెప్పు మార్గరెట్ నీకేం తెలుసునో."

బ్రిటిష్‌వారి పరిపాలనా దక్షతని ప్రయోగించింది దొరసానిమీద తన పరువు కాపాడుకోటానికి.

"తప్పదంటావా"దారిలోకి వచ్చింది మార్గరెట్ మత్తుపానీయం మునిపంటి క్రిందకి ప్రవహించగానే.

"నువ్వు చూపులు దించుకున్నావంటే ఏదో విశేషమే వుంటుందని నాకు తెలుసు మార్గరెట్. యిన్నాళ్ళ మన స్నేహంలో నీ గురించి నేను ఆ మాత్రం తెలుసుకోలేనంటా చెప్పు" అంది భారతి పట్టువిడవకుండా.

"ఉ" గాఢంగా నిట్టూర్చి — "సరే ... నువ్వు అంతగా అడుగుతుంటే అసలు విషయం దాచగలనా ... దాచి నీకు ద్రోహం చేయగలనా చెప్పు భారతీ" అంది నిదానంగా.

"ప్లీజ్ ... ముందు ఆ విషయం ఏమిటో చెప్పు ..." భారతి గుండె దడదడలాడింది ఎలాంటి విషయం వినాల్సి వస్తుందో అని.

"ఆవేశపడకు భారతీ ... యిది నేను కళ్ళతో చూసింది కాదు. అందులో వున్న నిజం ఏమిటో ఆ పరమాత్ముడికే తెలియాలి మరి. ప్రామిస్ ఎవరో చెప్పుకుంటుంటే విని యింకెవరో చెప్పుకుంటుంటే

## ఎడారిలో ఎర్ర కలువ

నా చెవిని పడింది మరి ..."

మార్గరెట్ గ్లాసులో వోడ్కాని మెల్లగా సిప్ చేస్తూ కథ మొదలుపెట్టింది.

* * *

"వెండీ డార్లింగ్ యు లుక్ మార్వలెస్ టుడే" అంటూ దొరసాని నడుం చుట్టూ చేతులు వేసి దుడుకుగా పెదవులు చుంబిస్తూ వుక్కిరి బిక్కిరి అయ్యారు అలవాటు లేని శంకరరావు.

అతని పట్టు అతి నేర్పుగా విడిపించుకుని దూరంగా జరిగింది వయ్యారిభామ వెండీవాకర్.

"ఏమిటి సంగతి ఈరోజు మరీ హుషారుగా వున్నావ్'. అంది ముద్దుగా.

"సింపిల్. అయ్ హేవ్ కమ్ టు ఎ డెసిషన్..." ఆ పెద్దమనిషి మనసుకాస్త కుదుట పడింది వెచ్చని కౌగిలిలో తగిలిన మెత్తని హాయికి.

"ఐసీ... ఏమిటో ఆ గొప్ప నిర్ణయం..." గోముగా చూస్తూ కన్నుగీటింది వెండీ చిలిపిగా.

"చెప్తాను... యిలా కూర్చో..." అంత లోగిల్లో చోటే లేదన్నట్లు తన వడిలో కూర్చోపెట్టుకున్నారు.

"ఆల్‌రైట్..." వెండీ చొరవకి సిగ్గు హడలి చచ్చింది.

వుల్లాసంగా వడిలో సింహాసనం ఎక్కి వయ్యారంగా వుంచుకున్న వాడి మెడచుట్టూ చేతులు వేసింది చురుకుగా.

తాజా వార్తలకు
ఆంధ్రపత్రిక దిన పత్రిక
చ ద వం డి.

"మనం పెళ్ళి చేసుకుందాం..." మాట తటబడ్డాడు శంకరరావు ఆ కోమలాంగి వంపు సొంపులికి తట్టుకోలేక.

"యూ మీన్ మేరేజ్..." పడిపడి నవ్వింది వెండీ.

"ఏం నీకు యిష్టం లేదా" తెల్లబోయారు దొరసాని ధోరణికి.

"ఓ మై డార్లింగ్... యిష్టం ఎందుకు వుండదు... అందులో పెళ్ళంటే ఏ ఆడదానికైనా మోజేమరి..." ఆప్యాయంగా నెరిసిన చెంపలు నిమిరింది వెండీ.

"చిత్రంగా వుందే..."

"ఏమిటి నేనా... నా మాటలా..."

"అదే నువ్వు పెళ్ళంటే ఏ ఆడదానికి మోజు వుండదు అంటుంటేను వింటానికి కాస్త..."

"విచిత్రంగా వుందా... మై లవ్..." వెటకారంగా నవ్వింది వెండీ.

"అది కాదు నా వుద్దేశం..."

వెండీ తీరు శంకరరావుగారికి ఏ మాత్రం నచ్చలేదు. ముడతలు పడ్డ కనుబొమల్లో తన అనుమానాన్ని పదిలంగా దాచుకుని పొంగుకువస్తున్న ఆవేశానికి వలపుతో ఆనకట్ట కట్టేపారేశారు వెండీని దగ్గరకు లాక్కుని లేత పెదవులమీద ముద్దుల వర్షం కురిపిస్తూ.

"దట్సీజ్ ఎనాఫ్..." మెల్లగా ముఖం త్రిప్పుకుని— "లిజన్ టు మి..." అంది.

"ఎస్..."

"నిజానికి నాకు పెళ్ళంటే అసలు యిష్టం లేదనే చెప్పాలి మరి... ఏదో మోకుతాడుతో కట్టి పాడేసిన గడ్డిమోపులా పెళ్ళి చేసుకుంటే ఈ మనిషి జీవితానికి ఏమి స్వేచ్ఛ వుంటుంది చెప్పు..."

"అలాగ..."

"కమాన్ డార్లింగ్ డోంట్ బి సిల్లీ... నేనేదో అన్నానని అనవసరంగా బుర్ర పాడుచేసుకోక...ఎవరి అభిప్రాయాలు వాళ్ళవి ఏమంటావ్... ఎనీహౌ నీ లాంటి మగాడు పెళ్ళాడ్తానని ముందుకువస్తే అబ్బే కాదని ఏ ఆడది అంటుంది చెప్పు... నీ పిచ్చికాని... కమాన్ చీర్ అప్ అయ్ సే..." అంది కవ్వింపు చూపుల్లో రవ్వంత వయ్యారం వలకబోస్తూ.

"రియల్లీ ... ఆర్ యు హేపీ..." నమ్మలేక పోయారు శంకరరావు.

"వన్ థింగ్... పెళ్ళంటే అంత తేలికంటావా..."

"ఈ వారిజాక్షి వప్పుకోవాలే కాని అదేమంత కష్టమైన పనికాదు..." బుగ్గమీద చిటికవేశారు శంకరరావు హుషారుగా.

"డాక్టర్ రావు ది గ్రేట్ సైకియాట్రిస్టు వైఫ్‌కి విడాకులు యిచ్చి... ఓ సర్వ సాధారణమైన నర్స్‌తో లేచిపోయాడని నలుగురికీ తెలిస్తే నీ పరువు ప్రతిష్ఠలు ఏమవుతాయో ఆలోచించావా..."

"పరపతిపోతుందని వాపోడానికి నేను యిప్పుడు ఇండియాలో లేనుగా..."

"ఓ... ఐసీ..."

"అయితే నీ నిర్ణయం మాటమేటి..."

"నీ భార్య వప్పుకోకపోతేనో..." ఎదురు ప్రశ్న వేసింది వెండీ.

"నో... వప్పించే బాధ్యత నాది... నీకెందుకు అదంతా నాకు వదిలేసేయ్..."

"యు మస్ట్ బి జోకింగ్..."

"నో... నో... అయ్ ప్రామిస్..." అన్నారు శంకరరావు ఆవేశంగా.

"మీ ఇండియన్ లేడీస్ అంత తేలికగా వప్పుకుంటారా విడాకులు యివ్వటానికి..."

"విడాకులు యిస్తున్నానని అనలేదే నేను..." చిలిపిగా నవ్వారు శంకరరావు.

"దెన్ వాట్..."

అనుమానంగా ఏదో అర్థమయినట్టు అతని ముందుకు వచ్చి ఆయన ముఖాన్ని హద్దులు దాటి దండయాత్ర సాగిస్తున్న తన లేత గుండెలకేసి ఆప్యాయంగా హత్తుకుంది, నాజూకైన వేళ్ళతో జుట్టు నెమ్మదిగా నిమురుతూ.

"వెండీ డార్లింగ్ షల్ అయ్ ఫిక్స్‌యు ప డ్రింకు..." అన్నారు శంకరరావు వూపిరాడక వుక్కిరి బిక్కిరి అవుతూ.

'ష్యూర్ హనీ...ప్లీజ్ డు..." అంది వెండీ వాకర్ ఏదో ఆలోచిస్తూ.

బకార్డీ గ్లాసుల్లోపోసి కోక్ కేను విప్పి మగువని మత్తుపానీయాల్లో ముంచేశారు శంకరరావు, ఆ మిగిలిన రాత్రంతా పండగ చేసుకుంటూ.

(ముగింపు పైవారం)

# ఎడారిలో ఎర్రకలువ

'రధ' సాయిరమేష్



(గత సంచిక తరువాయి)

మార్గరెట్ పూసగ్రుచ్చినట్లు పురాణం విప్పే సరికి భారతీదేవి దిక్కు చచ్చిపోయింది. మనసులో ఆలోచనలు మంచుగడ్డలయ్యాయి. ఆమె నోట మాటరాలేదు. అలా ఎంతసేపు కూర్చుండిపోయిందో ఆవిడకే తెలీదు. మార్గరెట్ భుజం తట్టి 'భయపడకు అంతా సర్దుకుంటుందిలే' అని చెప్పి వెళ్ళిన సంగతే గుర్తులేదు.

మత్తు యిచ్చి పడుకోపెట్టిన మనిషి కొంత సేపటికి మత్తుదిగి మరో లోకంలోంచి దిగుతున్నట్లు భారతీదేవి మనసులోని మూగ వేదనంతా కరుగుతోన్న మంచుగడ్డలా మారింది.

శంకరరావులో వున్నపళంగా వూహించనంత మార్పు రావటం భారతికి భరించరానిదే అయ్యింది. భార్యకి అన్యాయం చేయాలన్న తలంపు ఎలా కలిగిందో ఆ మనిషికి ? మనసుపడి ఏరి కోరి చేసుకున్నాడు భారతిని ఓ పాతికేళ్ళ క్రితం. యింట్లో వాళ్ళు ఒప్పుకోకపోతే ప్రక్కవూరు తీసుకువెళ్ళి గుళ్ళో పెళ్ళి చేసుకుని వున్న వూళ్ళో పంచాయితీ పెట్టించి మరీ చాటించాడు శంకరరావు, భారతీదేవి తన ముద్దుల భార్యని.

ఒకే కులం కానందుకు యింట్లో వాళ్ళు వెలివేస్తే వెర్రిచూపులు వేసి వెక్కివెక్కి ఏడ్వకుండా గుండె నిబ్బరంతో ఆ కష్టాలన్నీ దాటుకుంటూ ఆఖరికి ఆ దూరతీరాలు చేరుకున్నారు చిలకా గోరింకల్లా.

ఆ ప్రేమాయణమంతా పాతగాథై గతంలో కరిగిపోయినా, మళ్ళీ అందరూ ఒకటయ్యారు అని అందరూ అబ్బురపడి చెవులు కొరుక్కునేటంతగా సంబంధాలు పెరిగినా శంకరరావుగారి ప్రవర్తనలో మాత్రం ఎలాంటి మార్పూ రాలేదు అన్నాళ్ళుగా. ఇప్పుడు అర్ధాంగిమీద వున్న అపురూపమైన ప్రేమ హారతి కర్పూరంలా ఆవిరైపోతుంటే ఆ వుత్తమ యిల్లాలి కొనకంటిలో వుప్పెనలు పొంగటంలో వింతేమి వుంటుంది ?

దేముడికి హారతి యివ్వాలంటే కర్పూరాన్ని కరిగించి తీరాలి అని పర్దివుచ్చి చెప్పటానికి మార్గరెట్ లాంటి మరో యిల్లాలు తప్పించి యింకెవరున్నారు ఆ ఆంధ్రుల ఆడపడుచు భారతీదేవికి ఆ పరాయి భూమిలో !

సాయంత్రం నాల్గు దాటుతోంది. బ్రిటిష్ వాతావరణం అప్పటికే అర్ధరాత్రిని గుర్తుచేస్తోంది. బయట ఫాగు లైట్లు మంచుతెరల్ని చీల్చలేక అవస్థ పడుతోన్నాయి మసక వెలుగుతో.

నీరసంగాలేచి వెళ్ళి లైటు వేసింది భారతీదేవి. తీర్చి దిద్దినట్లు అమర్చుకున్న లాండ్‌బార్‌లో కూర్చుని బెల్స్ విస్కీబాటిల్ విప్పింది. అంతవరకూ ఎప్పుడూ ఏ మత్తుపానీయాన్నీ అంత పెద్ద ఎత్తున ఆస్వాదించలేదేమో ఆ ఆడబిడ్డ కాస్త వుక్కిరిబిక్కిరి అయ్యింది. 'తలచుకుంటున్నాడు కాబోలు ఆకతాయి వాడు ఎక్కడో కుబుకుతూ' మత్తులో నెత్తికొట్టుకుంది భారతి, కసితీరా కట్టుకున్నవాడ్ని తిట్టుకుంటూ.

అంతా గతమే అన్నట్లు ఆ రాత్రి కూడా గతంలో కలిసిపోయింది, మెల్లగా చల్లగా ఆ ఆంధ్రుల ఆడపడుచుని శుభ్రంగా చిత్తుచేస్తూ.

భారతిదేవి ఆ నిర్ణయానికి రావటంలో తప్పు లేదేమో కాని అది ఎంతవరకూ సమంజసమయ్యింది అని చెప్పటానికి సరిఅయిన తోడు లేకపోవటమే శోచనీయమైన విషయం అయ్యింది.

ఆ బాధ్యత కూడా నెత్తిన పెట్టుకోడానికి మార్గరెట్ తోబుట్టువా తోటి కోడలా ?

అందుకే "నీ యిష్టం భారతి, నీకు ఎలా తోస్తే అలా చేయి" అంది తప్పించుకుంటూ.

"నీ వుద్దేశం ఏమిటో సిన్సియర్‌గా చెప్పు మార్గరెట్ ప్లీజ్ ..." అంది ఆఖరిసారిగా బ్రతిమలాడుతూ.


"నాకేమీ కొత్తగా అనిపించటం లేదు మరి... ఏదో టి. వి. లో డాలాస్ సీరీస్ లాంటిది చూస్తున్నట్లుందంతే" అని నవ్వింది కొట్టిపారేస్తూ.

"అయితే నా జీవితం కూడా నీకో టి. వి. సీరీస్‌లా వుందన్నమాట ... మైగాడ్."

"అబ్బే... అదికాదు భారతీ... ఏదో సర్దాకి అన్నానంతే... మరీ అంత సీరియస్‌గా తీసుకోక మరి..."

"ఫర్ గెట్ యిట్..." భారతి చిన్నబుచ్చుకుంది.

"ప్లీజ్... టెల్ మి వాట్ కెన్ అయ్ డు




ఫర్ యు...'' మార్గరెట్ బతిమాలింది మన్నించమన్నట్లు చూస్తూ.

అయిదారు క్షణాలు అతి దీక్షగా ఆలోచిస్తూ ఆఖరికి అడిగింది భారతి—

''ముందు ఆ సుందరిని ఓ మారు చూడాలని వుంది...''

''అంతేకదా... అదెంతపని... అయ్ విల్ అరేంజ్...నిజానికి నర్స్ వాకర్ నాకు చానాళ్ళబట్టి తెలుసు... నేను సిస్టర్‌గా పనిచేస్తున్న రోజుల్లో వెండీవాకర్ నా దగ్గర స్టూడెంట్... అయ్ కెన్ కాల్ హెర్ ఫర్ టీ...'' అంది మార్గరెట్ మురిసిపోతూ.

భారతీదేవి పరాకుగా ఊకొట్టింది రేస్‌కారులా అంతరాలోచనలు దూసుకుపోతోంటే.

* * *

ఆఖరికి ఆ రోజు రానేవచ్చింది. అతి ఖరీదైన తన బి. ఎమ్. డబ్ల్యు కారులో బయలుదేరి వెళ్ళింది భారతి.

జీవితం ఆరని దీపం కాదు. మనిషి మాసిపోని కొత్తబట్ట కాదు. దీపం ఎప్పుడో ఒకప్పుడు ఆరిపోతుందని గాలిలో పెడ్తే ఏం బాగుంటుంది ? బట్టలు మాసిపోతాయని బీరువాలో దాచి తాళం వేస్తే ఏం మిగులుతుంది ? దేనికది ఎప్పటికప్పుడు వాడుకోవాలి, ఆడి ఆరేసుకోవాలి. పాడైపోతుందన్నప్పుడు తగు జాగ్రత్త తీసుకోవాలి. చిన్నతనంలో తాతగారు పిట్టకథలు చెప్తూ భారతికి బోధించిన పరమార్థం అదొక్కటే. శాశ్వతంగా ఆవిడ మనసులో శిలమీద చెక్కిన సూక్తుల్లా నిలిచిపోయాయి, ఎప్పటికప్పుడు ఆమెకి మనోబలాన్ని ప్రసాదిస్తూ !

వూహలతో వుక్కిరిబిక్కిరి అవుతూ వూపిరి బిగబట్టి మార్గరెట్ యింట్లో అడుగు పెట్టింది. అప్పటికే విలాసిని వెండీవాకర్ అక్కడ ప్రత్యక్షమై వుంది విరిసిన కలువలా వయ్యారం వలకబోస్తూ.

పరిచయ కావ్యాలు పూర్తికాగానే వెండీవాకర్ కరచాలనంచేస్తూ —

''మీ గురించి విన్నానుకాని మిమ్మల్ని యింత వరకూ ఎప్పుడూ చూడలేదు మరి'' అంది తన కన్నె వన్నెలకి కళ్ళెంవేసి లాగుతూ.

''ఐసీ...'' మాటలే కరుకయ్యాయి భారతీదేవికి.

## ఎడారిలో ఎర్ర కలువ

''డాక్టర్ రావు నాకు బాగా తెలుసు... ఆయన వార్డ్‌లోనే నేను స్టాఫ్‌గా పనిచేస్తోంది మరి'' నాజూకుగా నవ్వింది వెండీ.

మార్గరెట్ కాఫీ నెపంతో కిచన్‌లోకి వెళ్ళింది. భారతి అవకాశాన్ని వదులుకోలేకపోయింది.

''పెళ్ళయ్యిందా మీకు...'' అడిగింది భారతి.

''పెళ్ళా...'' ఫక్కున నవ్వి— ''అయ్ హేట్ దట్ వర్డ్—'' అంది విలాసిని వెండీ.

''ఎప్పుడో ఒకప్పుడు చేసుకున్నట్టు నటించాలిగా ఆడదై పుట్టాక...''

''మా ఆంగ్లేయులికి అలాంటి రూలేమీలేదని మీకు తెలిసేవుండాలే...'' అందివెండీ వెటకారంగా.

''నా వుద్దేశం అదికాదు...''

''అర్థమయ్యింది మీ అనుమానం ఏమిటో... బట్ యుసీ... అయ్ డోంట్ మైండ్... పెళ్ళి కాకుండా పిల్లలు పుట్టినా నేనేమీ వర్రీ అవ్వను... యిన్‌ఫేక్ట్ అయ్ హేట్ చిల్డ్రన్ టూ...'' అంది చూపులతో చీదరించుకుంటూ.

''అలాగా...'' భారతి ఎత్తిపొడిచింది అతివ మీద కోపమంతా ఆత్మలోనే దిగమింగుకుని మృదు మధురమైన చిరునవ్వు ఒకటి మోముమీద తెచ్చిపెట్టుకుంటూ.

''నిజానికి నాకు అదే హేపీగా వుంటుందంటే నమ్మండి... ఓ గొడవ వుండదుకదా మొగుడితోనూ, మొసాలెత్తించే ఈ సంసారంతోనూ...'' గుచ్చి గుచ్చి చూసింది వెండీ ఆ మాటలంటూ.

''మీకు తెలీదేమో కాని మా ఇండియన్ ఆడవాళ్ళు చాలా అమాయకులు మరి... అలాంటి విషయాల్లో...'' భారతీదేవి ఎదురుదెబ్బ తీసింది.

''అయ్ పిటీ దట్...''

''విచ్చలవిడిగా తిరిగి చిన్నప్పటిమంచీ అన్నీ నేర్చుకుని వుంటే ఏమోమరి... దేనికైనా తెగించ వచ్చేమో మీ ఆడవాళ్ళలా...''

''అదేమంత కష్టమైన పని కాదే ఒకరిని చూసి నేర్చుకోటానికి... చూడండి మిసెస్, రావ్. ఆడదైనా, మగవాడైనా ఆనందంకోసం ఏంచేసినా తప్పులేదని నా అభిప్రాయం. మీరు నాతో ఏకీభవించాలని ఏమీ లేదనుకోండి... విషయం వచ్చింది కాబట్టి చెప్తున్నాను... పన్నీరైనా కన్నీరైనా అరచేతిలో ఎంతకాలం దాచుకోగలం చెప్పండి... యు మస్ట్ బి నోయింగ్ ఆల్ దిస్...ఏ మంత్రానికి ఆ మంత్రం వేయాలి మరి ...'' అంది దర్పంగా వెండీ మాటలతో భారతీదేవిని మభ్యపెడుతూ.

''అలాఅని మన ఆనందంకోసం మరో ఆడదాని జీవితాన్ని బండపాలు చేస్తే ఏమి బాగుంటుంది చెప్పండి...''

భారతి మనసు బెంగపడింది ఆ వగలాడి వాక్చాతుర్యానికి తట్టుకోలేక.

సంసార సాగరంలో ఓ పెను తుఫానులో చిక్కుకుని వూగిసలాడుతోన్న చిన్న తెప్పకి తెరచాప వేస్తే మంచిదో చుక్కాని త్రిప్పితే మంచిదో అర్థంకాలేదు, ఏమీ సాధించలేక ఆక్రోశిస్తున్న ఆ అలివేణి ఆత్మకి ఆ క్షణం.

''యిప్పుడు అలాంటి గొడవలేవీ లేవు కదా మన యిద్దరిమధ్యా... అంత పెద్దగా బాధపడిపోవటానికి... ప్లీజ్ మిసెస్ రావ్ టేకియిట్ ఈజీ విల్ యు...?''అంది వెండీవాకర్ వ్యంగ్యంగానవ్వుతూ.

''అఫ్‌కోర్స్... అఫ్‌కోర్స్ ..'' మొగమాట పడింది భారతీదేవి మాటలు కరువై. మార్గరెట్ రాక మరోసారి భంగపరచింది, మనసు కరిగించే ఆ మగువ కథని అసంపూర్తిగా వదిలేస్తూ.

తేనీటి విందులు సేవించటం పూర్తయ్యాక వెండీ లేచింది కదిలివెళ్ళే వుద్దేశంతో...

''హోప్ టు సి యు ఎగేన్ సమ్‌టైమ్ మిసెస్ రావ్...''అని, వయ్యారంగా ఎత్తుమడమలు చప్పుడుచేస్తూ మినీ కారు ఎక్కి శరవేగంతో యవ్వనాన్ని ఎగరేసుకుపోయింది ఆ నెరజాణ, మబ్బుల్లో దాగిన సూర్యుణ్ణి అందుకోవటానికి.

* * *

భారతీదేవి సగం మనిషి అయ్యింది ఆ పది పదిహేను రోజులకే. ఆవిడ మనోవేదనకి మందేమిటో శంకరరావుగారికి బాగా తెలుసు. అయినా తనకు పట్టనట్టు వూరుకున్నారు అన్నాళ్ళూ.

మనసుపడి చేసుకున్న మగువమీద మమత చంపుకోలేకో, ముఖం తుడుచుకోలేకో తెలీదుకాని ఓ శుభోదయంలో సానుభూతి చూపించారు శంకరరావు.

''ఏం భారతీ ఈ మధ్య బాగా నీరసంగా వుంటున్నావు ... వంట్లో బాగుండటం లేదా'' అని అడుగుతూ.

''నేను ఎలావుంటే మీకే ... మీ ఆటపాటలకి అడ్డురావడం లేదుగా'' అంది భారతి, ఆవేశాన్ని లోలోపల అణచివేసుకుంటూ.

''నీకేమైనా మతిపోయిందా ... అవేం మాటలు ... '' అన్నారు శంకరరావు మందలింపుగా.

''ప్లీజ్ నన్ను విసిగించకండి ... మీ పనేదో మీరు చూసుకోండి ... వెళ్ళండి'' అంది భారతి పెల్లుబుకుతున్న దుఃఖాన్ని పదునైన మాటల్లో పెడ్తూ.

''ఆల్‌రైట్ ... నాతో మాట్లాడటానికికూడా నీకు అంత చిరాకు అనిపిస్తే ... నీ ఎదురుగా కూర్చుని అడుగులు మడుగులు వత్తాల్సిన పని నాకేమీ లేదు . మర్చిపోకు. సంజాయిషీ చెప్పుకో వలసినంత పొరపాటు పని ఏమీ చేయలేదు నేను. నువ్వే లేనిపోని అపోహలతో అనుమానాలు పెంచుకుని అద్దంలాంటి జీవితాన్ని ముక్కలు చేసుకుంటున్నావు. దానివలన నీకూ, నాకూ ఎవరికీ ఏమీ వరగదు లేనిపోని ఆవేదన తప్పించి ... నేను ఎప్పుడూ ఒకేలా వున్నాను ... వుంటాను కూడా'' వుద్రేకంతో ఉపన్యాసం పూర్తిచేసి సగం సగం తిన్న సేండ్‌విచ్ ప్లేట్‌లో వదిలేసి వున్నపళంగా లేచి వెళ్ళిపోయారు శంకరరావు.

'ఎప్పుడూ ఒకేలా వున్నాడుట ... ఎవరిని వుద్ధరించటానికో ... ఎవరికి తెలీదని ఆ దొంగ తిరుగుళ్ళు ... ఆ మాయ మాటలూను.'

ఉక్రోషం వెళ్ళగ్రక్కింది భారతీదేవి ఆఖరికి వెక్కి వెక్కి ఏడుస్తూ.

* * *

మిసెస్ థాచర్ ప్రధానమంత్రి అయ్యింది. కంజర్వేటివ్ పార్టీ పదవిలోకి వచ్చింది అంటే అర్థం పెట్టుబడిదారులదే ప్రజారాజ్యమంతా అని వివరిస్తోంది టి. వి. లో రిపోర్టర్ అన్నాఫోర్డ్ పదిగంటల న్యూస్ చెప్తూ.

రెండు గ్లాసుల్లో నెపోలియన్ బ్రాందీ పోసి—

''రావ్... నీకు జింజరేల్ కావాలా... కోకో కలుపుకుంటావా'' అని అడిగింది వెండీ.

''ఎనీతింగ్ విల్ డు మై లవ్'' అన్నారు శంకరరావు టి. వి. వార్తల్లో లీనమైపోతూ.

''నీ ముద్దుల యిల్లాలు నన్ను పిలిపించింది. ఎందుకో నీకేమైనా తెలుసా.''

గ్లాసు అందించి ఆయన ప్రక్క ఆసీనురాలయ్యింది అందాల వెండీ.

వున్నట్లుండి వినిపించిన వెండీ మాటలకి నెత్తిమీద పిడుగు పడ్డట్టు వులిక్కిపడ్డారు శంకరరావు.

''ఏమన్నావ్'' అరిచినంతపని చేశారు శంకరరావు నెచ్చెలి చేయి పట్టుకుని పిచ్చిగా కుదుపుతూనే.

''నెమ్మది నెమ్మది, ఏమిటా కంగారు... ఆవేశం ఆరోగ్యానికి అంత మంచిదికాదు... బిహేవ్ యువర్ సెల్ఫ్ విత్ యు...'' ఆయన పట్టు విడిపించుకుని కాస్త ప్రక్కకు జరిగింది వెండీ మూతి ముడుచుకుంటూ.

''అది సరేకాని... నీ గురించి భారతికి ఎలా తెలిసింది.''

ముద్దులదొరసాని చెక్కిలి పట్టుకుని తనవైపు త్రిప్పుకున్నారు శంకరరావు తగ్గు స్వరంతో చిరు లాలిత్యం ఒలికిస్తూ.

''ఏమిటి మన సంగతి యింకా ఈ నాలుగు





గోడల మధ్యే కూర్చుందనుకున్నావా... కమాన్ రావ్... డోంట్ బి ఎ ఫూల్... మన ప్రేమకథ వీధినపడటమే కాదు ... కాళ్ళువచ్చి మీ యింటిదాకా నడిచివెళ్ళింది... వెళ్ళి వూరుకున్నా బాగుండును... తిన్నగా వెళ్ళి మీ ఆవిడని హడలగొట్టేస్తూ తలుపు కూడా తట్టింది మరి...''

అదేదో చెప్పి నవ్వుకోవలసిన ఛలోక్తి అన్నట్టు విరగబడి నవ్వింది వెండీ వెటకారంగా.

వళ్ళు మండింది శంకరరావుగారికి. అయినా చల్లార్చుకున్నారు చెలిమనసు మరోసారినొప్పించలేక.

''ఈ శృగార పురుషుడి స్నేహాలు...ఈ రహస్య సమావేశాలు అన్నీ ఆవిడకు తెలుసునన్ని నా నమ్మకం...''

ముందుకు వంగి శంకరరావుగారిని మెల్లగా ముద్దాడింది ఎక్కడలేని ప్రేమ ఎదలోంచి పొంగిస్తూ.

కొన్ని క్షణాలు మౌనం వహించాడు ఆయన వగలాడి వంపు సొంపులు తగిలి తనను తాను మైమరచిపోతూ.

''ఏమడిగింది మా ఆవిడ'' గంభీరంగా అడిగారు శంకరరావు కామిని కౌగిలిలోంచి తాత్కాలికంగా తప్పుకుంటూ.

''ప్రత్యేకించి ఏమీ అడగలేదు కాని ఓసారి కదిపి చూసింది గుట్టు బయట పెడ్తానేమోనని...''

''నువ్వేం చెప్పావు ... ''

''ఆహా ... నాతోనా నాటకాలు ... ఆరు నూరైనా నోరు జారను ... నీకు తెలీదేమో కాని... నాతో నిజం చెప్పించటం ఆ జీసను తరం కూడా కాదు ... అందులో యిలాంటి విషయాల్లో ... '' దర్పంగా ఓ చిరు దరహాసం చిందించి — ''నువ్వేమీ వర్రీ అవ్వకు రావ్...తగు జాగ్రత్త తీసుకున్నానులే'' అంది భుజం తట్టి హామీ యిస్తూ.

''అసలు భారతికి ఎలా తెలిసిందబ్బా మన సంగతి ... '' అన్నారు శంకరరావు వెండీ వాలకాన్ని శంకిస్తూ.

''ఇలాంటి విషయాల్లో ఆరితేరిన నిపుణులు... నారీమణులు చాలామంది వున్నారులే ... నువ్వు బాధ పడి ప్రయోజనం లేదు ... వాళ్ళ. వృత్తే అది మరి ... '' అంది బుజ్జగిస్తూ.

''ఎవరో ఆ పుణ్యాత్ములు...'' వెటకరించారు శంకరరావు మాటలు సాగదీస్తూ.

''ఇంకెవరు మిసెస్ లాయిడ్ ... ''

''యు మీన్ మార్గరెట్ లాయిడ్ ... ''

''ఆహా ... ''

''ఓ మై గాడ్'' తల పట్టుకున్నారు శంకరరావు.

''డోంట్ వర్రీ రావ్ ... నీ పరువు ప్రతిష్ఠలకి ఎలాంటి భంగం రాదని నేను హామీ యిస్తున్నాను సరేనా ... యిలాంటి విషయాలు పట్టించుకోనట్టు వూరుకుంటే నాటికవే సద్దుమణగి పోతాయి ... కమాన్ లెట్ అజ్ హేవ్ ది డ్రింక్ ... చీర్స్ ఫర్ యువర్ హెల్త్ అండ్ హేపీనెస్'' అంటూ గ్లాసుడు బ్రాందీ గడగడా త్రాగేసింది వెండీవాకర్.

* * *

మార్గరెట్‌ని యింటికి ఆహ్వానించింది భారతి ఫోన్‌చేసి.

''ఏమిటి వున్నట్లుండీ పండగ ... '' అసహనంగా అడిగింది మార్గరెట్ వచ్చీరాగానే.

''అబ్బే పండగేమీ లేదు ... నేను చెప్పిన పని ఏం చేశావో తెలుసుకుందామని ... అయినా ఇలాంటి విషయాలు ఫోన్‌లో మాట్లాడితే బాగుండదు కదా... అందుకని'' అంది భారతి బెదురు చూపులు చూస్తూ.

''అంతేకదా... ఏదో కొంప మునిగిపోయినట్లు నువ్వు యిందాక ఫోన్‌లో మాట్లాడ్తుంటే చాలా కంగారుపడ్డాను మరి... న్యూజిలాండ్ నుంచి మా కజిన్ వచ్చిందేమో;యింట్లో కాస్త హడావిడిగా వుంది...'' అంది మార్గరెట్ అసహనంగా.

''అయామ్ సారీ మార్గరెట్... అనవసరంగా నీకు యిబ్బంది కలిగించినట్లున్నాను...''

''నోనో... యిట్ీజ్ ... ఓ. కె.''

''డ్రింక్ ఏమైనా పుచ్చుకుంటావా'' భారతి ఎర చూపించింది దొరసానికి సముదాయింపుగా.

''నో... థేంక్యూ... అయ్ మస్ట్ రియల్లీ గో నౌ...''

''హేవ్ సమ్ జిన్ అండ్ టానిక్.''

ఓ క్షణం తటపటాయించి ''ఆల్ రైట్'' అంది ఆఖరికి.

విలువైన మందు అందగానే మారు మాట్లాడకుండా కూర్చుంది మార్గరెట్ అరగంటపైగా.

''వెండీతో మాట్లాడావా'' అడిగింది భారతి

''ఆహా...''

''ఏమంది...''

''నిజం చెప్పమంటావా'' జాలిగా చూసింది మార్గరెట్.

''ప్లీజ్...'' భారతి కంఠం దుఃఖంతో బొంగురుపోయింది.

''మొగుడంటే మోజు వున్న ఏ ఆడదీ వాడ్ని గాలికి వదిలేసి వూరుకోదట... ముందే తను జాగ్రత్త తీసుకోవాలట... అంతేకాదట... రావు నీకెంతో యిప్పుడు తనకీ అంతేనట... అయితే రావుకి ఎవరు కావాలో మీ యిద్దరిలో అన్నది అతడు తేల్చుకోవలసిన విషయమేనట... అందులో తను చేయగలిగింది ఏమీలేదట... తను ఎవరినీ కట్టిపడేయిలేదట ... ఎవరి దారికీ అడ్డురాదట... అలా అని చెప్పమంది నీతో...'' గాఢంగా నిట్టూర్చి ఓ గ్రుక్కెడు జిన్ ఆస్వాదిస్తూ మళ్ళీ మొదలుపెట్టింది మార్గరెట్-

''ఎనీవే... యిదీ మా సంభాషణ సారాంశమంతా... సారీ భారతీ... యిది చాలా హార్ట్ బ్రేకింగ్‌గా వుందికదూ నీకు... ఏంచేస్తాం చెప్పు రావు నీకు యింత అన్యాయం చేస్తాడని నేను ఎప్పుడూ అనుకోలేదు... మీ ఇండియన్ మగవాళ్ళు ఎంతో ఉత్తములనీ, ఉన్నతాదర్శాలు కలవాళ్ళనీ నేనూ అపోహపడ్డాను సుమా...'' అంది తీసిపారేస్తూ.

ఆపైన మార్గరెట్ ఏదేదో చెప్పిందికాని ఏమీ పట్టించుకునే స్థితిలో మాత్రం లేదు భారతి. యింకెందుకు కథకి అంతం యిదే అని తెలిసినప్పుడు యింకెవరో వచ్చి ఆదుకుని ఆ కథని పొడిగిస్తారని అపోహపడటం శుద్ధ అవివేకం అనిపించింది బెంగపడ్డ భారతి మనసుకి.

# ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

## పి. యు. ఎమ్. కాశీబుగ్గ

రామలక్ష్మిగారూ, మీ పై మీ అభిప్రాయం ఏమిటి ? ఇలా అడిగానని కోపం తెచ్చుకోకండి.

★ నేనేం శ్రీశ్రీనా— నా కంటే ఘనులిక లేరు —వుండరు అనుకోడానికి ! నేను చాలా మామూలు మనిషిని. నేల విడిచి సాము చేయడానికి కూడా భయం.

## నీలిమ - కొడవలూరు

చైను లాగిన రైలు ఆగును. మరి అమ్మాయి పైటచెంగు లాగితే ?

★ పళ్లు రాలును ! ( సారీ — దంతములు రాలును !! )

## భవాని – కాశీబుగ్గ

దేవుడిని వాడు వీడు అనే వాడుతారు. అలా అంటే పాపం కాదా ?

★ ఆత్మీయత ధ్వనిస్తుంది — ఏ క వ చ న ప్రయోగంలో.

## బి. ఎస్. పి. – కాకివాడ

మీరు సమాధానాలు చెప్పడానికెవరినేనా సలహా అడుగుతారా ?

★ అడగను. వంట ఒకే చేతి మీద సాగాలని నమ్మేదాన్ని !!

## ఎల్. ఎస్. – భువనేశ్వర్

మన దేశంలో నిరుద్యోగ సమస్య ఎప్పటికి తీరుతుంది ?

★ ఉద్యోగం అంటే 'ఆఫీసులోనే' అనుకునే తత్వం కుర్రాళ్లలో తగ్గాలి. ఆత్మ గౌరవానికి భంగంకాని ఏపనేనా చేయడానికి— ముందుకు రావాలి. అప్పుడే కాస్తైనా — యీ నిరుద్యోగపు కొండచిలువ కదలడం ప్రారంభిస్తుంది.

## జె. ఎస్. కె. – పొద్దుటూరు

"పొ ద్దు తి రు గు డు పూలు" సినిమా కని ప్రత్యేకంగా రాశారా ?

★ అవును.

## టి.టి.ఎమ్. – పెదకాకాని

నిష్కల్మషమైన స్నేహాలకు, ఆత్మీయతా బంధాలకు — అక్రమ సంబంధం అంటగట్టి అపోహలను సృష్టించే కొందరు చదువుకున్న 'కుసంస్కారులను' ఏమనాలి ?

★ మీ మనస్సు పరిశుద్ధంగా వున్నప్పుడు — కుసంస్కారుల మాటలనెందుకు పట్టించుకోవాలి ? వారిని నమ్మించాలన్న తాపత్రయం ఎందుకు ?

## ఎస్. వి. ఆర్. – చినవంత

ఆడది చాలా పొగరుబోతు అని నేనంటాను ?

★ చిత్తం తెలివైన ఆడదానికి కాస్త పొగరు —అందమే.

## ఎస్. వి. వి. – వనపర్తి

రాచరికాలు లేని మన ప్రజాస్వామ్యంలో ఈ- ఆస్థాన విద్వాంసుల పరువేమిటి ?

★ అజాగళ స్తనాలు ! ఉన్నా లేకున్నా ఒకటే

## టి.వి.ఆర్. – పెనమలూరు

నాకు చిన్నపిల్లలంటే యిష్టం. స్వార్థం అంటే తెలియని వార్కి మంచి మనసు మంచి హృదయం వుంటాయి.

★ నిజమే. కాని వాళ్లలా చిన్నపిల్లలుగా వుండిపోరే ! ★

---

అది జరిగిన వారం రోజులకే అనుకోని దారుణం జరిగిపోయింది.

ఆంధ్రుల ఆడపడుచు, శంకరరావుగారి ముద్దుల యిల్లాలు, యిరవై సంవత్సరాలు పైగా అతని ఏకైక అర్ధాంగిగా ఏకచ్ఛత్రాధిపత్యం చేసిన భారతీదేవి ఆయువు ఆఖరికి అనంత వాయువుల్లో ఐక్యమైపోయింది.

దిగులు అనే జబ్బును తగ్గించటానికి తనభర్త ఎందరికో యిస్తుండే బోర్విడాన్ అనే మాత్రలు ఓ వంద మింగి తన దిగుల్ని శాశ్వతంగా దిగమింగుకుంది భారతి ఆత్మహత్యకి తన పేరుని అంకితం చేసుకుంటూ.

ఆ షాక్‌లోంచి కోలుకోటానికి కొంతకాలం పట్టినా చిగురించే ఆశలు శంకరరావుగారిని చాలా త్వరగానే ఏటిగట్టుకి చేర్చాయి. తేలటానికి మానో మాకో చేతికి దొరకాలేకాని ఎంత సాగరమైనా ఈది తేలటం ఎంతసేపు బ్రతుకుమీద ఆశవుంటే ?

భారతీయ సాంప్రదాయాలతో, ఆచారాలతో, కుల మత తత్వాలతో విసిగి వేసారిపోయిన శంకరరావుగారికి తెల్లవాళ్ళ అందాలు ఆర్భాటాలు కనువిందు కలిగించాయి. మత్తుజల్లి మనసుని ఆకట్టుకోటమే కాదు, మనిషిలోకూడా శాశ్వతంగా జట్టు కుదుర్చుకున్నాయి కోమలాంగి వెండీ వాకర్‌తో శంకరరావుగారికి పెళ్ళి కుదుర్చుతూ.

పెళ్ళి ఘనంగా జరిగే అవకాశం ఎలాగూలేదు. కాబట్టి కనీసం హనీమూన్ అయినా కోర్కెతీరా పెద్దఎత్తున జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు ఆ వెనసీ నెరవని కొత్త జంట.

"వెనిస్ వెళ్దాం... మైలవ్" అని అడిగింది ముద్దుగా.

## ఎడారిలో ఎర్ర కలువ

"వైవ్‌లేదు స్వీట్ హార్ట్... బ్లాకుపూల్‌తో తృప్తిపడదాం ప్రస్తుతానికి" అనునయించారు శంకరరావు.

"కనీసం అమెస్టర్‌డామ్ అయినా వెళ్తే బాగుంటుందేమో" అలిగింది అందంగా వెండీ.

"స్కాట్‌లాండ్ వెళ్దాం నీకంత మోజుగా వుంటే" ముంగురులు నిమిరారు ఆయన.

"ప్లీజ్... సార్డీనియా వెళ్దాం... నీ ముద్దుల యిల్లాలి ఈ చిన్న కోరిక తీర్చలేవా చెప్పు." అంది వెండీ గోముగా చూస్తూ ముందుకువంగి ముద్దు పెడుతూ.

"ఆల్‌రైట్ డార్లింగ్... నువ్వు మనసుపడి అడిగితే నేను కాదనగలనా చెప్పు." మండుటెండలో మంచుగడ్డలా కరిగిపోయారు శంకరరావు.

మర్నాడు బయలుదేరి హనీమూన్ జరుపుకోటానికి స్పెయిన్ వెళ్తారనగా — ముందురోజు రాత్రి తన ఎలక్ట్రిక్ మంచంమీద నడుం వాల్చారు శంకరరావు వళ్ళుమరిచి గురకలుపెట్టి హాయిగానిదురపోతూ.

వుల్లిపొర కాగితంలాంటి పొడుగాటి నైటీలో తన అందానికి విందులు చేస్తూ కొత్త భర్త చేతులు విడిపించుకుని మంచందిగింది వెండీ, చులకనగా శంకరరావు వైపు చూసి చిరునవ్వు చిందిస్తూ.

వులిక్కిపడి లేచారు శంకరరావు వున్నట్టుండి. చేత్తో తడిమి చూస్తే బెడ్‌మీద వెండీ సుతిమెత్తని శరీరం తగలలేదు. ఫోన్ డయల్ చేస్తున్న శబ్దం ఆయన్ని నిద్రాదేవి వడిలోంచి పూర్తిగా లేవదీసింది.

బెడ్‌లైట్ వెలిగించి టైమ్ చూసుకున్నారు. రాత్రి పన్నెండు దాటుతోంది.

"ఇంత రాత్రి ఎవర్కబ్బా ఫోన్ చేస్తోంది.." అనుకుంటూ మంచం దిగి గుమ్మంవైపు నడిచారు

తలుపు తీయబోతూ చటుక్కున ఆగిపోయారు మస్తిష్కంలో వున్నట్టుండి మెరిసిన ఓ మాయదారి తలపుతో.

వెనక్కి తిరిగి మంచం దగ్గరవున్న ఎక్స్‌టెన్షన్ ఫోన్ నెమ్మదిగా ఎత్తారు మౌత్‌పీస్ చేత్తో మూసి పట్టుకుంటూ.

"యు డోంట్ వర్రీ డార్లింగ్... అంతా నేను చూసుకుంటానుగా ... యింకెన్ని రోజులు .. ఆ మాత్రం ఓపిక పట్టలేవా చెప్పు ... కమాన్ . డోంట్‌బి సిల్లీ ... ముసలాడితో నాకు హనీమూన్ ఏమిటి చెప్పు ... అతగాడికి నేను కావాలి ... నాకు నువ్వు కావాలి... మన యిద్దరికీ డబ్బు కావాలి ... ఏమంటావ్... గుడ్... దటీజ్ బెటర్... ఆల్‌రైట్ మై లవ్... మళ్ళీ నేను ఫోన్ చేస్తాను స్పెయిన్ నుంచి తిరిగి రాగానే ... ఎప్పటిలా అక్కడే కలుసుకుందాం... ఓ.కె... మై స్వీట్ కిస్సెస్ డార్లింగ్.."

శంకరరావుగారికి కాళ్ళ క్రింద భవంతి కంపించి ఎక్కడో భూమిలోకి కృంగిపోతున్నట్టు అనిపించింది.

భారతీదేవి మృదు మధురమైన సుందర రూపం, చిన్ననాటి సౌకుమార్యం ఒక్కసారిగా ఆయన కళ్ళ ముందు కదిలాడాయి.

మరుక్షణంలో కళ్ళముందు కారుచీకట్లు క్రమ్ముకున్నాయి.

"ఏమయింది డార్లింగ్...నువ్వెందుకు లేచావు" అంటూ భర్త భుజం చుట్టూ చేతులు వేసి వయ్యారం వలకబోసిన వెండీ చేతులికి చైతన్యం తప్పిన శంకరరావు శరీరమే దక్కింది; ఆ దొరసాని ఏనాడో ఏ దేముడికో నోచుకున్న నోము ఫలితంగా ???

-/ అ యి పో యిం ది /●